# తడకపల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ఘనంగా క్రికెట్ టోర్నమెంట్




వుదయం, సిద్దిపేట ప్రతినిధి, జనవరి 14:తడకపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామ బి ఆర్ ఎస్. సీనియర్ నాయకులు బైండ్ల సాయిలు గారు, గ్రామ ఉపసర్పంచ్ అల్లిమెల్లి నరేందర్, ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ టోర్నమెంట్‌కు గ్రామంలోని యువకులు పెద్ద ఎత్తున పాల్గొని క్రీడాస్ఫూర్తితో పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు నగదు బహుమతులతో పాటు ఇతర బహుమతులను అందజేశారు. మొదటి మరియు రెండో బహుమతులను గ్రామ సర్పంచ్ తోడంగల వెంకటేష్, ఉపసర్పంచ్ నరేందర్, తమ చేతుల మీదుగా విజేతలకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ అల్లిమెల్లి నరేందర్ గారు మాట్లాడుతూ, తాను ఎల్లవేళలా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని తెలిపారు. అలాగే తడకపల్లి గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సిద్దిపేట మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తూ యువతను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. గ్రామ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బైండ్ల సాయిలు, గారు ఎల్లప్పుడూ ప్రజలకు సేవ చేస్తూ ముందుండటం గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కృష్ణారెడ్డి, కనకయ్య, ఆగం రెడ్డి, రమేష్ యాదవ్ రెడ్డి, పులి రాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంట్ గ్రామంలో యువతను చెడు అలవాట్లకు దూరంగా ఉంచుతూ క్రీడల వైపు మళ్లించే దిశగా మంచి ప్రయత్నంగా నిలిచిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.

# ఖేలో ఇండియా అస్మిత సౌత్ జోన్ యోగాసన ఛాంపియన్‌షిప్‌లో సిద్దిపేట క్రీడాకారుల ప్రతిభ




వుదయం, సిద్దిపేట ప్రతినిధి, జనవరి 14:హైదరాబాద్ నగరంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్), నాచారం వేదికగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ? ఖేలో ఇండియా ? అస్మిత సౌత్ జోన్ యోగాసన ఛాంపియన్‌షిప్ పోటీలు ఈ నెల 13వ తేదీ మంగళవారం విజయవంతంగా ముగిశాయి. ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి 350 మందికి పైగా క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో సిద్దిపేట జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచి పతకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారు. రిథమిక్ ఫైర్ విభాగంలో మనీష్ మరియు పూజిత ద్వితీయ స్థానం సాధించి రజత పతకం గెలుచుకున్నారు. అలాగే ట్రెడిషనల్ గ్రూప్ విభాగంలో ప్రసన్న మరియు మనీష్ తృతీయ స్థానం సాధించి కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నారు. ఈ విజేతలు త్వరలో ఢిల్లీ నందు జరగనున్న జాతీయ స్థాయి అస్మిత యోగాసన పోటీల్లో పాల్గొననున్నారు. ద్వితీయ స్థానం సాధించిన మనీష్ మరియు పూజితలకు ఒక్కొక్కరికి రూ. 8,000 చొప్పున, తృతీయ స్థానం సాధించిన ప్రసన్న మరియు మనీష్‌లకు ఒక్కొక్కరికి రూ. 5,000 చొప్పున స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుండి క్యాష్ ప్రైజ్‌గా త్వరలో అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ గారు, ఎమ్మెల్సీ శ్రీ మల్కా కొమురయ్య గారు, నేషనల్ అబ్జర్వర్ శ్రీ రోహిత్ కౌశిక్ గారు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ ఛాంపియన్‌షిప్‌కు కాంపిటేషన్ డైరెక్టర్‌గా ప్రముఖ యోగా శిక్షకులు, తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ తోట సతీష్ గారు బాధ్యతలు నిర్వర్తించి పోటీలను సమర్థవంతంగా నిర్వహించి విజయవంతంగా పూర్తి చేశారు. ఈ స్థాయిలో అవకాశం తోట సతీష్ గారికి లభించడం ఆనందకరమైన విషయం అని పలువురు ప్రశంసలు తెలిపారు. పోటీల నిర్వహణలో టెక్నికల్ అఫీషియల్‌గా శ్రీమతి తోట సంధ్య గారు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్ రావు గారు, ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్ గారు పాల్గొని క్రీడాకారులను, నిర్వాహకులను అభినందించారు. సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ తరఫున జిల్లా అధ్యక్షుడు తోట అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమస్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు విక్రం రెడ్డి, హరి ప్రసాద్, గౌరవాధ్యక్షులు కొమురవెల్లి అంజయ్య, చీఫ్ ప్యాట్రన్ చిప్ప ప్రభాకర్ తదితరులు విజేతలకు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు.

# నాగుల బండ సమీపంలో రోడ్డు ప్రమాదం



వుదయం న్యూస్ కొండపాక ప్రతినిధిజనవరి 14బుధవారం రోజు రాజీవ్ రహదారి పైన నాగుల బండ సమీపంలో లో గల ఐటీ టవర్ వద్ద ముందువెళ్తున్న చేరియల్ మండలం చిట్యాల గ్రామానికి చెందినఒకే కుటుంబ సభ్యులు దీపక్ 38, లత 33, హర్ష 08 లు బైక్ పైన సిద్దిపేట వచ్చి తిరిగివెళ్తున్న క్రమంలో వెనక నుండి గుర్తు తెలియని మరొక బైక్ బలంగా ఢీ కొనగా దీపక్ తో పాటు లత, హర్ష రోడ్డుపై పడి దీపక్, లతలకు తీవ్రంగా గాయపడ్డారని, వారి కుమారుడు మహర్షి తలకుకూడా తీవ్ర గాయాలు తగలగా ఆపస్మారక స్థితిలోకి వెళ్లాడని, కొండపాక "108" సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ రమేష్ వారికి చికిత్స చేస్తూ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నట్టు తెలిపారు. మహర్షి ని పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందన్నారని తెలిసింది.

# తూప్రాన్ ప్రాంతం నుండి బిజెపి నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**గులాబీ కండువాలతో బిజెపి నాయకులను ఆహ్వానించిన గజ్వేల్ నియోజవర్గ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడి**

గజ్వేల్, 14 జనవరి (వుదయం ప్రతినిధి)తూప్రాన్ పట్టణానికి చెందిన బిజెపి నాయకులు అధ్యక్షుడు సతీష్ చారి మరియు అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది బిజెపి యువకులు పెద్ద ఎత్తున గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలోకి చేయడం జరిగింది. వారికి గులాబీ కండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపిన వంటేరు ప్రతాప్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారి పేర్లు అన్వేష్ రెడ్డి, వినోద్ కుమార్, రమేష్ యాదవ్, సతీష్ యాదవ్, సంతోష్ పొన్నాల, కృష్ణ, బొగ్గుల సత్యనారాయణ నల్ల శ్రీను, తప్ప నరేష్, తప్ప నాగరాజు, శ్రీకాంత్, బొడ్ల రాజు, నల్ల రాజు, రాములు, బాబు, హరీష్, భాను, బాలేష్, స్వర్గం రాజు, నరేష్, సాయి దుర్గ, పాపారావు, నర్సింలు, శ్రీను, ఆంజనేయులు, యాదగిరి, సత్యం, అడవి సత్యనారాయణ, కే రాజు, చింతల అజయ్ లు బి ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తూప్రాన్ పట్టణం నుండి పెద్ద ఎత్తున బిజెపి నుండి యువకులు చేరడాన్ని స్వాగతించారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ఆకర్షితులై చాలామంది బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారు. తూప్రాన్ మున్సిపాలిటీ లో దాదాపు 200 కోట్ల రూపాయల అభివృద్ధితో కేసీఆర్ తూప్రాన్ మున్సిపాలిటీ యొక్క రూపురేఖలను మార్చారన్నారు. కాంగ్రెస్ 2 సంవత్సరాల ప్రభుత్వంలో తూప్రాన్ గజ్వేల్ మున్సిపాలిటీలో రోడ్లకు పడిన గుంతలను కూడా పూడ్చలేని పరిస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. బిజెపి నుండి గెలిచిన ఎంపీ రఘునందన్ రావు గజ్వేల్ నియోజకవర్గం ఇచ్చిన నిధులు గుండు సున్నా అని ఎద్దేవా చేశారు బిజెపి ఎంపీ రఘునందన్ రావు కేవలం మాటలకే పరిమితమని, పార్లమెంట్ ప్రజలకు అందుబాటులో ఉండని వ్యక్తి రఘునందన్ రావు అని అందుకే బిజెపి నుండి చాలామంది బిఆర్ఎస్ లోకి వస్తున్నారని తెలిపారు. బిజెపి ఎంపీ కి మాటలు తప్ప చేతలు అభివృద్ధి చేయడం చేతకాదాని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న గజ్వేల్ నియోజకవర్గం లో అభివృద్ధి శూన్యమని తెలిపారు. కెసిఆర్ బిఆర్ఎస్ గజ్వేల్ మున్సిపాలిటీలో మరియు తూప్రాన్ మున్సిపాలిటీలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమం జరిగిందని, కెసిఆర్ బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్ దుర్గాప్రసాద్,సీనియర్ నాయకులు పూదరి యాదగిరి గౌడ్,పాల రమేష్ గౌడ్, అహ్మద్, తదితరులున్నారు.

# ఎన్‌టీవీ జర్నలిస్టుల అరెస్టు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం



వుదయం, సిద్దిపేట ప్రతినిధి, జనవరి 14:టి యు డబ్ల్యూ జె (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కూతురు రాజిరెడ్డి తీవ్ర ఖండనవార్త ప్రసారం చేసిన కారణంతో ఎన్‌టీవీ జర్నలిస్టులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా విరుద్ధమని టి యు డబ్ల్యూ జె (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కూతురు రాజిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది భావప్రకటన స్వేచ్ఛపై, మీడియా స్వాతంత్ర్యంపై జరిగిన ప్రత్యక్ష దాడిగా ఆయన పేర్కొన్నారు. ఎన్‌టీవీలో ప్రసారమైన ఒక వార్తకు బాధ్యులంటూ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్, సీనియర్ జర్నలిస్టులు పరిపూర్ణాచారి, సుధీర్‌తో పాటు ఒక మహిళా జర్నలిస్టును అక్రమంగా అరెస్ట్ చేయడం అత్యంత అప్రజాస్వామిక చర్యగా ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు ప్రజలకు హక్కుల పరిరక్షణ, భావ స్వేచ్ఛకు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ హామీలను విస్మరించడం తగదన్నారు. వార్త ప్రసారం చేయడమే నేరంగా పరిగణించి జర్నలిస్టులను క్రిమినల్స్‌లా అరెస్ట్ చేయడం పోలీసు దౌర్జన్యానికి నిదర్శనమని అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా పనిచేస్తుందని, అలాంటి మీడియాపై ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదమని హెచ్చరించారు. తక్షణమే అరెస్ట్ చేసిన జర్నలిస్టులను నిరుపాధికంగా విడుదల చేయాలని, మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలను ప్రభుత్వం మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని టి యు డబ్ల్యూ జె (ఐజేయు) స్పష్టం చేసింది.

# వలపు వల, దంపతుల ఎర

## సోషల్ మీడియా వేదికగా బ్లాక్ మెయిల్ చేస్తున్న భార్యాభర్తల భాగోతం బట్టబయలు





కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డికరీంనగర్, జనవరి14(వుదయం ప్రతినిధి),కరీంనగర్ రూరల్, గత రెండు సంవత్సరాల నుండి కరీంనగర్ రూరల్ మండలంలోని ఆరేపల్లి లో గల శ్రీ సాయి నివాస అపార్ట్మెంట్ లోని ఒక ప్లాట్ లో భార్యాభర్తలు ఇద్దరూ కలిసి ఇన్‌స్టాగ్రామ్ లో తమ ఫోటోలను పెట్టుచు అట్టి ఫోనులో ఆమె పోస్టులు పెట్టుచు వాటిని చూసి కొంతమంది వ్యక్తులు చూసి ఆమెను ఇన్‌స్టాగ్రామ్ లో ఫాలో అవుతూ ఆమె నెంబరు తీసుకొని ఆమెను సంప్రదించగా డబ్బులు తీసుకొని రావాలని అయితేనే సెక్స్ లో పాల్గొంటానని తన అడ్రస్ తెలుపగా దాదాపు 100 మంది వరకు కరీంనగర్ మరియు చుట్టూ ప్రక్కన ఏరియాలో నుండి కొందరు బడా వ్యాపారస్తులు మరియు యువకులు ఆమె ఉంటున్న అపార్ట్మెంట్ కు వచ్చి ఆమె భర్త అనుమతితో ఆమెతో వారు సెక్స్ లో పాల్గొంటూ డబ్బులు ఇచ్చేవారు వారు సెక్స్ లో పాల్గొన్న సమయంలో నగ్నంగా ఉన్నప్పుడు తన భర్త ఫోన్లో వీడియో రికార్డు చేసేవారు వారు ఇచ్చిన డబ్బులతో అపార్ట్మెంట్ ఈఎంఐ లోన్ కట్టేవారు మరియు ఒక టాటా కారు కొనుక్కొని దర్జాగా తిరుగుచుండేవారు వారి అపార్ట్మెంట్లో ఏసీలు సోఫా సెట్లు విలువైన బెడ్స్ కూడా ఉన్నవి మరియు వారు వారి దగ్గరకు వచ్చిన వారిని మీరు నగ్నంగా ఉన్న వీడియోలు మా దగ్గర ఉన్నవి, వాటిని వైరల్ చేస్తామని బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసేవారు నగ్నంగా ఉన్న ఫోటోలు బయటపడితే పరువు పోతదని కొంతమంది పలుకుబడి ఉన్న వ్యక్తులు భయపడి ఇచ్చే వారు ఒక సంవత్సరం కింద పరిచయమైన కరీంనగర్ కు చెందిన వ్యక్తి వారికి బాగా చనువుగా ఉండి ఆమె భర్తతో మందు త్రాగుతూ ఆమెతో ఎక్కువసార్లు సెక్స్లో పాల్గొనుచుండగా అతనికి మాయ మాటలు చెప్పి వారి అపార్ట్మెంట్ లోనులు మరియు కారు ఇఎంఐలు అతనితోనే కట్టించేవారు చివరకు అతని వద్ద డబ్బులు అయిపోయి కొన్ని రోజులు రాకపోగా అతనికి వాట్సాప్ కాల్స్ చేసి నీవు ఎందుకు రావడం లేదని అడిగితే నా దగ్గర డబ్బులు లేవు ఇక నన్ను మర్చిపోండి అని చెప్పగా వారిద్దరూ భార్యాభర్తలు అట్టి వ్యక్తిని మాకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వు నిన్ను మర్చిపోతాము అతనికి చెప్పగా అతడు నా వద్ద డబ్బులు లేవని చెప్పగా వారు అంతటితో ఆగక నీవు 5 లక్షల రూపాయల డబ్బులు ఇవ్వకపోతే నీ వీడియోలు మీ ఇంట్లో వారికి పంపుతామని అప్పటికీ నీవు ఇవ్వకపోతే నిన్ను ఎలాగైనా చంపుతామని బెదిరించినారు అతడు చంపుతారని భయపడి ఒక లక్ష రూపాయలు ఇస్తానని అనుకొని వాటిని తీసుకొని ఒంటరిగా వారి ఇంటికి పోయి ఇస్తానని శ్రీపురం కాలనీ బోర్డు వద్ద రాపిడో బుక్ చేయడానికి ఉండగా అప్పుడే తనను బెదిరించిన ఇద్దరు భార్యాభర్తలు వారి కారులో అట్టివ్యక్తి ఇంటికి వెళదామని రాగా అతడు కనపడగా అతనిని పిలిచి డబ్బులు ఇస్తావా లేదా లేకపోతే నిన్ను ఎలాగైనా చంపుతామని బెదిరించగా సదరు వ్యక్తి చంపుతారేమో అని భయపడి తన వద్ద ఒక లక్ష రూపాయలు ఉన్నావని అవివారికి ఇచ్చి మిగతా నాలుగు లక్షలు రెండు రోజుల్లో పంపిస్తామని ఇంతవరకు దాదాపు మీకు 14 లక్షల రూపాయల వరకు ఇచ్చానని నన్ను ఏమి చేయవద్దని వీడియోలను తీసివేయాలని వేడుకోగా వారు 4 లక్షలు ఇవ్వకపోతే తప్పకుండా వీడియోలు బయటపెట్టి నిన్ను ఏదో విధంగా చంపుతామని బెదిరించి వెళ్ళిపోయినారు సదరు వ్యక్తి భయపడుకుంటూ తన బంధువులకు మిత్రులకు జరిగిన మొత్తం విషయాన్ని చెప్పగా వారు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయమని చెప్పగా అతడు పోలీస్ స్టేషన్ కు మంగళవారం న ఫిర్యాదు చేసి తాను వారికి ఇచ్చిన డబ్బులు ఫోన్ పే ద్వారా పంపానని చూపించగా పోలీస్ స్టేషన్ లో భార్య భర్తల ఇద్దరిపై కేసు నమోదు చేసి నేరస్తుల గురించి ఏసిపి విజయ్ కుమార్ ఆదేశానుసారం సిఐ నిరంజన్ రెడ్డి మరియు ఎస్ఐలు సిబ్బందితో రెండు గ్రూపులుగా గాలిస్తుండగా బుధవారం ఉదయం వారిద్దరు వారి కారు నడుపుకుంటూ వచ్చుచూ టేస్టీ దాబా వద్ద ఆగి ఫోన్ మాట్లాడుతుండగా అనుమానంతో వారిని పట్టుకొని విచారించగా వారు జరిగిన విషయం మొత్తం చెప్పి నేరమును ఒప్పుకొని వారు కొన్న కారును వారు నగ్నంగా ఉన్న వీడియోలు తీసిన మొబైల్ ఫోన్ లను వారి వద్ద ఉన్న ఫిర్యాదు ఇచ్చిన చెక్కును చూపించగా వాటిని స్వాధీన పరుచుకొని పీఎస్ కు తీసుకొని వచ్చి వారిని రిమాండ్ నిమిత్తం తదుపరి చర్య నిమిత్తం మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా వారిని 14 రోజుల నిమిత్తం జైలుకు తరలించామని ఆదేశాలు ఇవ్వగా వారిని ఎస్కార్టులుగా తీసుకొని పోయి జైలులో అప్పగించినది - నేరస్తులైన భార్యాభర్తలది మంచిర్యాల జిల్లా వీరికి ఒక కుమారుడు మరియు కూతురు ఉన్నారు, గత కొంతకాలంగా కరీంనగర్లో ఉంటూ ఈ వ్యవహారం జరుపుతున్నారు. మరియు ఇట్టి కేసును 24 గంటల లోపు ఛేదించి పట్టుకున్నందుకు గాను కరీంనగర్ రూరల్ సిబ్బంది ని కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ అభినందించారు.

# ఎల్లమ్మ చెరువు కట్టపై పతంగులు ఎగరవేసినమంత్రి పొన్నం ప్రభాకర్




హుస్నాబాద్ ( వుదయం )జనవరి 14సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట పై పతంగుల మంత్రి పొన్నం ప్రభాకర్ ఫెస్టివల్ లో పాల్గొని సందడి చేశారు. స్థానిక నాయకులతో కలిసి గాలి పటాలు ఎగురవేసి కాసేపు ఆహ్లాదంగా గడిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రజలకు భోగి మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నిన్న హైదరాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్ లో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ జరిగిందని దానిలో 40 దేశాల నుండి వందల మంది కైట్ ప్లేయర్స్ వచ్చారన్నారు. వచ్చే ఏడాది లోపు హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు టూరిజం స్పాట్ గా మార్చుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే సంక్రాంతికి హుస్నాబాద్ చెరువు కట్ట పై కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ఏర్పాటు చేసుకుందామన్నారు. మహా సముద్రంగండి ,సర్దార్ పాపన్న గుట్టలు , భైరవ స్వామి గుడి , అర్బన్ పార్క్,రాయికల్ వాటర్ ఫాల్స్, ఎల్లమ్మ చెరువు, ఎల్లమ్మ ఆలయం, పొట్లపల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయం, కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయం, గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్ట్ తో హుస్నాబాద్ టూరిజం, ఉపాధి, విద్య, అన్ని రకాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు. రంగురంగుల ముగ్గులు గొబ్బెమ్మలతో కుటుంబ సభ్యులంతా కలిసి సంక్రాంతి పండగ జరుపుకోవాలన్నారు.

# బీటీ రోడ్డు నిర్మాణానికి 7.80 కోట్ల రూపాయలను మంజూరు..

**భూషణ్ రావు పేట వాసంగుట్ట కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు పాలభిషేకం...**





కోరుట్ల జనవరి 14 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల పరిధిలోని గిరిజన గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది పలు అన్‌కనెక్టెడ్ ఎస్టీ తండాలకు బీటీ రోడ్ల నిర్మాణం కోసం 7 కోట్ల 80 లక్షల రూపాయలు ట్రైబల్ వెల్ఫేర్ నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఇందులో భాగంగా భూషణ్ రావు పేట పొలిమేర రోడ్డు నుంచి వాసంగుట్ట తండా వరకు గల రోడ్డు నిర్మాణానికి 1 కోటి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు ఇందుకుగాను భూషణ్ రావు పేట వాసంగుట్ట తండా కాంగ్రెస్ గ్రామ శాఖల ఆధ్వర్యంలో ప్రజా నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ల చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కొత్త చెరువు తండా సర్పంచ్ లక్కవత్ సంతోష్ మాట్లాడుతూ ఇట్టి నిధులతో గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపడి ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభమవుతుందని గిరిజన తండాలను గ్రామాలతో అనుసంధానం చేయడం వలన గిరిజన తండాల అభివృద్ధి సులభతారామౌతుందని ప్రజా ప్రభుత్వంలో ఎన్నో తండాలను గ్రామపంచాయతీ లుగా చేస్తూ వాటిని పల్లెలు పట్టణాలతో అను సంధానం చేసేందుకు పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించడం జరిగిందని ఆ రోడ్ల వలన ఆ ప్రాంత రైతులకు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు కథలాపూర్ మండలానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసినందుకు మండల స్థానిక కాంగ్రెస్ నాయకులతో పాటు స్థానిక గ్రామల ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ జిల్లా మున్నూరు కాపు అధ్యక్షులు చెదలు సత్యనారాయణ కథలాపూర్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు న్యావనంది శేఖర్ రాజారాం తండా సర్పంచ్ తిరుపతి నాయక్ ఉప సర్పంచ్ రాజేందర్ పెగ్గర్ల గ్రామ సర్పంచ్ కుంటాల నరేష్ ఏఎంసి డైరెక్టర్ వాకిటి రాజారెడ్డి కారపు గంగాధర్ ఆకుల శంకర్ భూషణ్ రావు పేట గ్రామ శాఖ అధ్యక్షులు తలారి మోహన్ మాజీ సర్పంచ్ గడ్డం స్వామి రెడ్డి గడ్డం చిన్నారెడ్డి లింగారావు తిరుపతి రెడ్డి రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ గోపిడి మధు గోవింద్ నాయక్ చారి దాసరి అంజయ్య భూమయ్య ముస్కు రాజేశ్వర్ రెడ్డి కోనాపూర్ ఉప సర్పంచ్ ఉదయ్ ఆపవత్ రాజేష్ కస్తూరి నరేష్ ఇస్తారు కేసి తండా ఉప సర్పంచ్ గుగులోత్ రమేష్ లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్థానిక తండా గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పిల్లలకు పతంగుల పంపిణీ...

**సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలకు పతంగుల పంపిణీ చేసిన మల్యాల మారుతి**



కోరుట్ల జనవరి 14 (వుదయం ప్రతినిధి) సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో పిల్లలకు గ్రామ ప్రజలకు ఆపరేషన్ సింధూరపై అవగాహన కలిగేలాగా పతంగుల పైన ఆపరేషన్స్ ఇందుకు సంబంధించిన ఫోటోలు ఉన్న పతంగులను భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో గ్రామంలోని పిల్లలందరికీ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముదాం రవి ఉప సర్పంచ్ చిట్యాల మల్లయ్య భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి బద్రి సత్యం నాంపెల్లి లింబాద్రి గాండ్ల స్వామి గాంధారి శ్రీనివాస్ నాంపల్లి శ్రీధర్ కోడిపెల్లి శేఖర్ రెడ్డి రవీందర్ రెడ్డి చుక్కా దేవరాజం రాచమడుగు వెంకటేశ్వరరావు కాసోజు ప్రతాప్ తెడ్డు మహేష్ అనిల్ రెడ్డి వెంకటేష్ వీరేందర్ సురేష్ శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయ రథదాత..



కలాల సాయిచంద్కోరుట్ల జనవరి 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల శ్రీ శివ మార్కండేయ కోటి నగరదుర్గ దేవాలయానికి స్థానిక వార్డుకు చెందిన కలాల సాయిచంద్ దేవాలయంలో జరిగే ఉత్సవాలు వినాయక

చవితి దసరా నవరాత్రులు మార్కండేయ జయంతి వసంత పంచమి ఆషాడ బోనాలు రాఖీ పౌర్ణమి తదితర పండుగలో ఊరేగింపు శోభయాత్రల కొరకు ఉపయోగించే రతాన్ని శాశ్వతంగా

ఆలయానికి ఉండే విధంగా కలాల సాయిచంద్ తన సొంత ఖర్చులతో తయారు తయారు చేయించి దేవాలయానికి ఇస్తానని ప్రకటించారు ఈ సందర్భంగా ఆలయ పక్షాన కలాల సాయి చందు ను స్వామివారి శేష వస్త్రాలు శాలువాతో సత్కరించారు వారికి వారి కుటుంబానికి అమ్మవారి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరిన కోరికలు నెరవేరాలని ఆలయ కమిటీ చైర్మన్ జిల్లా ధనుంజయ్ పద్మశాలి సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ కుమార్ లు కోరారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్ కోశాధికారి అందే రాజ్ కుమార్ కార్యవర్గ సభ్యులు పడాల గణేష్ యువత ఉపాధ్యక్షులు బండి సురేష్ ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్ కుమార్ సహాయ కార్యదర్శి రాడం మహేందర్ కోశాధికారి రుద్ర విగ్నేష్ కార్యవర్గ సభ్యులు గాజంగి మనీష్ బైరా ఆనంద్ కస్తూరి కళాధర్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు పైడిమడుగు విద్యార్థి ఎంపిక..



కోరుట్ల జనవరి 14 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 60 మీటర్ల రన్నింగ్ అండర్ 12 సంవత్సరాల పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన 6వ తరగతి విద్యార్థి బోయిని రిశ్వంత్ ప్రథమ స్థానంలో నిలిచి ఈనెల 18న అదిలాబాద్ జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి రన్నింగ్ పోటీలకు ఎంపికయ్యాడు ఈ సందర్భంగా విద్యార్థిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరం విజయ్ ఆజాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరుమళ్ళ ఆనంద్ వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీలత అండ్ ఉపాధ్యాయ బృందం తదితరులు అభినందించారు

# ఉంజల్ సేవ...



ముగిసిన ధనుర్మాస ఉత్సవాలు...కోరుట్ల జనవరి 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు మంగళవారం రాత్రి ఉంజల్ సేవ (ఏకాంత సేవ) కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహచారి శ్రీనివాసాచారి నేరెళ్ల శాస్త్రి నేరెళ్ల శ్రీనాథ్ వైదిక నిర్వహణలో నిర్వహించారు మంగళవారంతో ధనుర్మాస ఉత్సవాలు ముగింపు జరిగాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య ధర్మకర్తలు నేతి శ్రీనివాస్ కటుకం దివాకర్ కోట గంగాధర్ గోడికే రాములు చిలువేరి విజయకుమార్ చిట్యాల పద్మ ఆలయ ఈఓ ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆండాల్ గోస్టి బృందం సభ్యులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా మకర విలక్కు వేడుకలు ...



కోరుట్ల జనవరి 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అయ్యప్ప దేవాలయంలో మకర విళక్కు ను పురస్కరించుకొని దేవాలయ ప్రధానార్చకులు పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో వడిపూజ వైభవంగా నిర్వహించారు ముందుగా గణపతి సుబ్రమణ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప పది వెలిగించారు ఈకార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి ఆలయ గౌరవాధ్యక్షులు చిద్రాల నారాయణ జంబర్తి రమేష్ తోట రాజు చలిగంటి వినోద్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించి వాహనాలను నడపాలి...

**వాహనదారులకు అవగాహన సదస్సు...**
**సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి**



కోరుట్ల జనవరి 14 (వుదయం ప్రతినిధి) జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా డిఫెన్స్ ఇన్ డ్రైవింగ్ అనే విషయంపై బుధవారం కోరుట్ల బస్టాండ్ వద్ద రోడ్డుపై వెళ్తున్న ప్రయాణికులు అందరికీ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు ఇందులో భాగంగా హెల్మెట్ లేకుండా బైక్ పై ప్రయాణం చేసే వారికి హెల్మెట్ ధరించి రోడ్డుపైన వెళ్తున్న వారితో రోజా పూలు ఇచ్చి వారు కూడా వారిలాగా హెల్మెట్ ధరించాలని తెలియజేస్తూ హెల్మెట్ స్వచ్ఛందంగా ధరించిన వారందరికీ సీట్ బెల్ట్ పెట్టుకోవాలని కారులో ప్రయాణిస్తున్న వారందరికీ స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి సిబ్బంది రోజా పూలు ఇచ్చి వారిని అభినందించారు డిఫెన్స్ ఇవ్వు డ్రైవింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ మీద ప్రయాణించాలని కారులో వెళ్లేటప్పుడు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని వాహనాలకు ఓవర్ స్పీడ్ తో కాకుండా నార్మల్ స్పీడ్ తో వెళ్లాలని తాగి వాహనాలు నడపవద్దని తెలియజేస్తూ ప్రతి ఒక్కరు కూడా వారి యొక్క ప్రయాణాన్ని ప్రారంభించే ముందు వాళ్ళ కుటుంబ సభ్యులు భార్య పిల్లలను గుర్తు చేసుకొని వారి యొక్క ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి తో పాటు పోలీసు సిబ్బంది వాహనదారులు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు

# పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దుకు స్పీడ్ పోస్టు ఉద్యమం...

**టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్...**



జగిత్యాల జనవరి 14 (వుదయం ప్రతినిధి) పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని పాత పెన్షన్ పథకం పునరుద్దరణకు పీఎఫ్ఆర్ డిఏ చట్టం రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వంను కోరుతూ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లకు స్పీడ్ పోస్టు ల ద్వారా వినతిపత్రాలు పంపు తున్నామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు బుధవారం జిల్లా అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా డివిజన్ మండలాల టీ పెన్షన్ సంఘాల ప్రతినిధులు హరి అశోక్ కుమార్ అధ్యక్షతన సమావేశమయ్యారు అనంతరం 2026 –2027 కేంద్ర బడ్జెట్ 2026 ఫిబ్రవరి 1 ఆదివారం పార్లమెంట్ లో ప్రవేశ పెడుతున్న దృష్ట్యా పెన్షనర్ల కి ప్రభుత్వం ప్రతి నెలా ఇచ్చే గౌరవ భృతి పెన్షన్ పై ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రాలు రాసి ప్రధాన పోస్టు అఫీసు కు వెళ్ళి స్పీడ్ పోస్టు ద్వారా వినతిపత్రాలు పంపారు ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిసి హన్మంత్ రెడ్డి ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావు వెల్మల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ సంయుక్త కార్యదర్శులు నాయిని సంజీవ రావు ఎండి ఇక్బాల్ సయ్యద్ యూసుఫ్ కట్ట గంగాధర్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు కే సత్యనారాయణ బొబ్బటి కరుణ విజయలక్ష్మి కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం మెట్ పల్లి అధ్యక్షులు కే మురళి ధర్మపురి అధ్యక్షులు కే గంగాధర్ మల్యాల అధ్యక్షులు ఎండి యాకోబు కార్యదర్శి వీరారెడ్డి రాయికల్ అధ్యక్షులు ఎ రాములు జిల్లా డివిజన్ మండలాల పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులుగా డాక్టర్ రఘు



కోరుట్ల జనవరి 14 (వుదయం ప్రతినిధి) వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా గౌరవాధ్యక్షులుగా మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు నియామకం అయినట్లు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఉరుమండ్ల మహేష్ బుధవారం తెలిపారు వెయిట్ లిఫ్టింగ్ క్రీడ అభివృద్ధికి క్రీడాకారుల సంక్షేమానికి అదే

విధంగా జిల్లాలో యువ క్రీడాకారులను మరింత ప్రోత్సహించడానికి డాక్టర్ రఘు కృషి చేస్తారని పేర్కొంటూ ఈ నియామకం జరిపినట్లు తెలిపారు జిల్లాలో వెయిట్ లిఫ్టింగ్ క్రీడను మరింత ప్రోత్సహించడానికి డాక్టర్ చిట్నేని రఘు సలహాలను సూచనలను పాటిస్తామని పేర్కొన్నారు డాక్టర్ రఘు నియామకం పట్ల అసోసియేషన్ సభ్యులు వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు కాగా నూతనంగా జగిత్యాల జిల్లా గౌరవాధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ రఘు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తన నియామకం పట్ల సహకరించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు అసోసియేషన్ అభివృద్ధి సభ్యుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు

# శ్రీవారి చక్రస్నానం...

**చక్రస్థాన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**





కోరుట్ల జనవరి 14 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు బుధవారం మల్లాపూర్ మండలం కొత్త దామరాజ్ పల్లి గ్రామ గోదావరి నది తీరంలో శ్రీవారికి చక్రస్నాన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేశారు ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం చక్రస్నాన వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అత్యధికంగా కోరుట్ల నియోజకవర్గం కు నిధులు కేటాయించేలా కృషి చేస్తారని తెలిపారు అలాగే ఆ స్వామి వారి కృపా కటాక్షలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహచారి మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో కూడా అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అనాదిగా ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తుంటామని అందులో భాగంగా శ్రీ గోదారంగనాథుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటామని ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు కోరుట్ల పట్టణం వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి మల్లాపూర్ మండలం కొత్త దామరాజ్ పల్లి గ్రామ సమీపంలోనూ గోదావరి నదిలో శ్రీవారి సుదర్శన చక్రానికి చక్రస్నానం నిర్వహించడం మానవాహితీగా వస్తుందని ఇట్టి ఆనవాయితీలో భాగంగానే ఈ సంవత్సరం కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తో పాటు శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ ఎతిరాజం నర్సయ్య ధర్మకర్తలు నేతి శ్రీనివాస్ కటుకం దివాకర్ కోట గంగాధర్ గోడికే రాములు చిలువేరి విజయకుమార్ చిట్యాల పద్మ ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య కోరుట్ల పట్టణ గ్రామ ప్రజలతో పాటు కొత్తధామ్ రాజ్ పల్లి గ్రామ ప్రజలు భక్తులు మహిళలు ఆండాళ్ గోస్టి బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## హుస్నాబాద్ అన్ని రంగాల్లో ముందు ఉండేటట్టుగా చూసుకుంటాకోహెడ శనిగరం చెరువులో చేప పిల్లలు రొయ్యలను వదిలిన పొన్నం ప్రభాకర్మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

హుస్నాబాద్ కోహెడ (వుదయం )జనవరి 14ప్రతి సంవత్సరం వరదలు పోయిన తర్వాతనే అన్ని చెరువుల్లో చేప పిల్లలు వేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్య అభివృద్ధి పథకం ద్వారా 100 శాతం రాయితీతో శనిగరం చెరువులో రొయ్య పిల్లలను వదిలారు. మత్స్య సంపద ప్రకృతిలో పెరిగేదని, శరీరానికి ఆరోగ్యానికి చేపలు మంచివని మంత్రి తెలిపారు. చెరువుల్లో ప్రభుత్వమే చేప పిల్లలు, రొయ్యలు విడుదల చేస్తుందన్నారు. రాజీవ్ రహదారి మెయిన్ రోడ్డు పై ఫిష్ మార్కెట్ పెట్టాలని ప్రతిపాదనలు చేశామన్నారు. దీంతో కరీంనగర్, గోదావరిఖని ఇతర జిల్లాల వాళ్ళు హైదరాబాద్ నుండి వచ్చి పోయే వరకు కొనుగోళ్ళ చేస్తారన్నారు. స్థల సేకరణ జరగగానే ఇక్కడ ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేస్తామన్నారు. బొమ్మ చేపల ఉత్పత్తి కరీంనగర్ కేంద్రంగా ప్రకటించారని, శనిగరం చెరువులో చేప పిల్లల పెంపకానికి అనువుగా ఉందన్నారు. మత్స్య సంపద పై ప్రభుత్వం ఉపాధి కల్పనకు చర్యలు తీసుకుంటుందన్నారు. చేప ఉత్పత్తి కేంద్రాల్లో చేప పిల్లలు పెంపకాలు జరుగుతున్నాయని, ముదిరాజ్, గంగ పుత్రుల కోసం వాకిటి శ్రీహరి తపన పడతారన్నారు. ఉత్తర తెలంగాణలో, కరీంనగర్ జిల్లాల్లో ప్రతి చెరువులో చేప పిల్లలు వేయాలన్నారు. మరింత శ్రమ పడి రాజకీయాలతీతంగా హుస్నాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

మంచిర్యాల జిల్లా (వుదయం ప్రతినిధి)రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ వార్డులలో నివాసాలకు సమీపంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ట్రాన్స్ఫార్మర్లను వేరే ప్రదేశాలకు మార్చేలా త్వరలోనే పనులు చేపడతామని తెలిపారు. అమృత్ పథకం క్రింద క్యాతనపల్లి మున్సిపాలిటీకి 40 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఈ పథకంలో చేపట్టిన పనులు దాదాపు 50 శాతం పూర్తయ్యాయని, త్వరలోనే మిగిలిన పనులను పూర్తి చేసి ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా శుద్ధమైన త్రాగునీటి అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంచి ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. గత 10 సంవత్సరాల కాలంలో అందని రేషన్ కార్డులను ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి అందించడం జరిగిందని, ప్రజాపంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా అర్హులైన రేషన్ కార్డుదారులకు ప్రతినెల సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చే నెల నుండి అర్హత గల లబ్ధిదారులకు పెన్షన్లు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయల నగర అభివృద్ధి నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, వీటితోపాటు డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ప్రజా ప్రయోజనాలకు అవసరమయ్యే పనులకు వినియోగిస్తామని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 6 వ వార్డు భగత్ సింగ్ నగర్ లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద 87 లక్షల 58 వేల రూపాయల టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం, 21వ వార్డులో జెండా సమీపంలోని మెయిన్ రోడ్డులో 20 లక్షల రూపాయల నగరాభివృద్ధి నితులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం, 17 వ వార్డులో రాజీవ్ చౌక్ వద్ద 50 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో అంతర్గత రహదారులు, కాలువల నిర్మాణం, 20 వ వార్డు శ్రీనివాస నగర్ ? ప్రగతి నగర్ జంక్షన్ వద్ద 38 లక్షల రూపాయల నగరాభివృద్ధి నిధులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. 3వ వార్డు ఇందిరా నగర్ లో పోచమ్మ ఆలయం వద్ద 22 లక్షల 50 వేల రూపాయలు, 10వ వార్డు రిటైర్మెంట్ కాలనీ బోర్డు వద్ద 1 కోటి 24 లక్షల రూపాయలు, 11వ వార్డు లో గల సబ్‌స్టేషన్ వెనుక భాగంలో 28 లక్షల 36 వేల రూపాయలు, 15వ వార్డు లోని అరుమల్ల పోచం రోడ్డులో 42 లక్షల 60 వేల రూపాయల టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులతో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు.

